


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 301 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 10 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

# చివరి దశకు...



# వరదలపై యుద్ధం

- ఇది ముగిస్తే ఇక ఏపి పునర్నిర్మాణంపై దృష్టి
- బుడమేరుపై జగన్ ప్రభుత్వం పాపాలు
- 2.75లక్షల మంది తీవ్ర బాధలు పడ్డారు
- బోట్లు ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టించే కుట్ర
- జీవితాంతం ప్రజలకోసం పనిచేస్తా: చంద్రబాబు




**అక్షర విజేత, విజయవాడ**

వరదలపై యుద్ధం చివరి దశకు వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ యుద్ధం రేపటితో ముగిస్తే ఇక ఏపీ పునర్నిర్మాణంపై దృష్టి పెడతామని అన్నారు. సింగ్‌నగర్‌లో వరద వచ్చిన తొలిరోజు తాను పర్యటించినప్పటికీ, ఇప్పటికీ చాలా పురోగతి ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మొదటి రోజు ప్రజలు చాలా బాధగా ఉండటం చూశానని అన్నారు. 9వ రోజు ప్రభుత్వంపై పూర్తి నమ్మకం చూస్తున్నానని తెలిపారు. బుడమేరుపై జగన్ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల 2.75లక్షల మంది తీవ్ర బాధలు పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కొన్ని సందర్భాల్లో చివరి వ్యక్తికి సహాయం చేయలేకపోయామని అన్నారు. బోట్లు ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టించే కుట్ర పన్నారని విమర్శలు చేశారు. మొన్నటి వరకూ ఇసుక దొంగ వ్యాపారం చేసిన బోట్లను, ప్రజలను ముంచేందుకు పంపించారని ఆరోపించారు. గత ఏడాది ఇదే రోజు ఏ ఆధారం లేకుండా అక్రమ కేసులో నన్ను వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేసింది. ఆ రోజు ప్రజలంతా నా వెంట నిలిచారు. నా పట్ల అంత ఆదరణ చూపిన ప్రజల కోసం నా జీవితం అంకితం చేసి పని చేస్తా. నన్ను ఏ పేరుతో పిలిచినా పలుకుతూ, వారి మధ్యే ఉండి పని చేస్తా. ఈ రోజు ప్రజలకు కష్టం వస్తే నేనూ వారి మధ్య ఉన్నా. ఆ రోజూ బస్సులోనే ఉన్నా, ఈ రోజూ బస్సులోనే ఉన్నా. ప్రజల ముఖాల్లో నవ్వు చూద్దామనుకుంటుంటే, ఒక్కో ఇంట్లో ఒక్కో విషాద ఘటన ఉంది. అర్బన్ కంపెనీ సాయంతో పాడైన అన్ని వస్తువులు బాగు చేయిస్తున్నాం. ఈ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతాం. ప్రజలు నిలదొక్కు కునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జఠిలమైన సమస్యను సమన్వయంతో ప్రణాళికతో జాగ్రత్తగా పరిష్కరిస్తున్నామని అన్నారు. ఆప్కో, ఇతరత్రా దగ్గర ఎన్ని బట్టలు ఉంటే అన్నీ తెప్పించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంటిలో ఉండే వారికి తలా ఒక జత బట్టలు ఇస్తామని అని మాటిచ్చారు. ఆప్కో లేదా ఇతర సంస్థల నుంచి వెంటనే దుస్తులు తెప్పించి ఇచ్చే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉంటే.. సోమవారం సాయంత్రం వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించారు. విజయవాడలోని ఉర్మిలా నగర్, కవేలా సెంటర్, సింగ్ నగర్, పైపుల రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి.. వరద బాధితులను పరామర్శించారు. ' ఒక్కో ఇంటికి ఒక్కో జత బట్టలు ఇస్తాము. చాలామంది బట్టలు పోయాయి అని చెబుతున్నారు. చెడిపోయిన వస్తువులను బాగు చేసేందుకు అర్బన్ కంపెనీకి బాధ్యతలు అప్పగిస్తాం. ఇన్సురెన్స్ క్లయిమ్ పెడితే వెంటనే ఇప్పిస్తాం. కాల్స్‌కు రెస్పాండ్ కావాలి. మీరు ఫీడ్ బ్యాక్ ఇస్తేనే మాకు

## విజేత దిన పత్రిక ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు

# మహా అన్నదానం కార్యక్రమం

- పాల్గొన్న విజేత పత్రిక సిబ్బంది, విలేకరులు
- 3 రోజుల పాటు మహా అన్నదానం












**అక్షరవిజేత,విజయవాడ బ్యూరో :**

అన్నదాత సుఖీభవ అని మన పెద్దలు అంటు ఉంటారు. అంటే మనకున్న దాంట్లో ఎవరో ఒకరు అన్నదానం చేస్తే ఆ కుటుంబాన్ని చల్లగా చూడాలని ఆ దేవుని కోరుకుంటాం. గత పది రోజులుగా

## చివరి దశకు

# వరదలపై యుద్ధం



నాణ్యమైన సేవలు అందించేందుకు వీలుంటుంది ' అని వరద బాధితులకు సీఎం సూచించారు. ఇదిలావుంటే ఇటీవల ప్రకాశం బ్యారేజీకి బోట్లు ఢీకొన్న ఘటనపై అధికారులు సీఎం చంద్రబాబుకు నివేదిక సమర్పించారు. ఈ ఘటనలో కుట్రకోణం ఉందని తెలిపారు. డ్యాంను ఢీకొన్న బోట్లు వైసీపీ నేతలు, కార్యకర్తలవేనని నిర్ధారించారు. వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరుల బోట్లుగా గుర్తించినట్లు వెల్లడించారు. ఇసుక అక్రమ తవ్వకాలకు నందిగం సురేష్, ఉషాద్రికి చెందిన బోట్లనే వినియోగించుకునే వారని చెప్పారు. బోట్ల రిజిస్ట్రేషన్ల నెంబర్ల ద్వారా వాటి యజమానులను గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్లను ఉషాద్రి, కర్రి నరసింహా స్వామి, గూడూరు నాగమల్లీశ్వరిలకు చెందినవిగా గుర్తించారు. ఉషాద్రికి చెందిన 3 బోట్లను కలిపి కట్టడం వెనుకు కుట్ర కోణం దాగి ఉన్నట్లు చెప్పారు. సాధారణంగా మూడింటిని కలిపి కట్టరని.. వాటికి ఇనుప చైన్ల లంగరు వేయకుండా ప్లాస్టిక్ తాళ్లతో కట్టేసినట్లు పేర్కొన్నారు. తమ బోట్లతో పాటు సమీపంలోని మరో రెండింటిని కూడా కొట్టుకెళ్లేలా కుట్ర చేశారని నివేదికలో తెలిపారు. ఈ నెల 2న తెల్లవారుజామున 3 గంటల సమయంలో 5 బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొట్టినట్లు నివేదికలో పేర్కొన్నారు. అవి గేట్లకు ఉండే కౌంటర్ వెయిట్లకు కాకుండా బ్యారేజీ పిల్లర్లను బలంగా తాకితే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని చెప్పారు. మరోవైపు, పోలీసులు నిందితుల కాల్ డేటాను విశ్లేషిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు. రామ్మోహన్, ఉషాద్రిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 2న ప్రకాశం బ్యారేజీకి 11.42 లక్షల క్యూసెక్కుల మేర వరద వచ్చి చేరింది. అదే రోజున వేకువజామున 3 గంటల సమయంలో ఎగువ నుంచి పడవలు కొట్టుకొచ్చి.. 67,68, 69 గేట్లను ఢీకొట్టాయి. వీటిలో ఒకటి ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయింది. మరొకటి జాడ కనిపించలేదు. మిగిలిన వాటి వల్ల 2 గేట్లు దెబ్బతిన్నాయి. అయితే, దీనిపై కుట్ర కోణం ఉందనే అనుమానాలు వ్యక్తం కావడంతో ఇరిగేషన్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకేసారి 4 బోట్లు రావడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని చెప్పారు. అటు, ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తులో పలు కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. పడవల్ని కొద్దిరోజుల కిందటే ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని గొల్లపూడి వైపు తెచ్చి నిలిపారని.. అంతకు ముందు వరకూ అవి గుంటూరు జిల్లా వైపు ఉన్న ఉద్దండరాయునిపాలెం వైపు ఉండేవని తేలింది. అయితే, కొద్ది రోజుల కిందటే వీటిని ఎందుకు తెచ్చారు.. గొల్లపూడి రేవు దగ్గర ఉన్న శ్మశానం దగ్గర ఎందుకు కట్టి ఉంచారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా పడవల్ని వేటికవే నది ఒడ్డున లంగరు వేసి కట్టి ఉంచుతారు. కానీ, ఇక్కడ మాత్రం 3 పడవల్నీ కలిపి ప్లాస్టిక్ తాళ్లతో కట్టి ఉంచారు. కృష్ణా నదిలో నీటి మట్టం పెరుగుతున్న క్రమంలో.. ఏ పడవకు ఆ పడవను లంగరు వేసి కట్టి ఉంచాలని స్థానికులు హెచ్చరించినా యజమానులు పట్టించుకోలేదని పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరుగుతుందని చెప్పినా నిర్లక్ష్యం చేశారని పోలీసులకు కొందరు వివరించినట్లు సమాచారం.

## ఢిల్లీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు

# అధికారి ఇంట్లో సోదాలు

### - సిబిఐ సోదాల్లో రూ. 2.39 కోట్ల నగదు పట్టివేత

న్యూఢిల్లీ,అక్షర విజేత,
ఢిల్లీ పోల్యూషన్ కంట్రోల్ కమిటీ ఎన్విరాన్‌మెంట్ సీనియర్ ఇంజినీర్ మహమ్మద్ ఆరీఫ్ నివాసంలో సోమవారం సీబీఐ సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా రూ. 2.39 కోట్ల నగదును సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకుని.. సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఇంజినీర్ అరీఫ్‌తోపాటు పలువురిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ప్రైవేట్ సంస్థలకు లైసెన్స్‌లు పునరుద్ధరించే క్రమంలో డీపీసీసీ అనుమతి పొందవలసి ఉంది. అందులోభాగంగా పలు సంస్థల యజమానులు డీపీసీసీ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారు. దాంతో మధ్యవర్తుల ద్వారా ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ అరీఫ్ భారీగా నగదు డిమాండ్ చేశారు. దీంతో వివిధ సంస్థల యజమానులు.. సీబీఐను ఆశ్రయించారు. దాంతో రూ. 91,500 నగదు లంచంగా తీసుకున్న కేసులో ఆరీఫ్, కషలయ శరణ్ సింగ్‌తోపాటు అతడి కుమారుడిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు.

## విజేత దిన పత్రిక ఆధ్వర్యంలో

# విజయవాడ వరద బాధితులకు మహా అన్నదానం కార్యక్రమం







కురుస్తున్న భారీ వర్షాలకు విజయవాడ అంతా కూడా అస్తవ్యస్తమయ్యింది .ఒకవైపు వాన మరోవైపు రోడ్లన్నీ నీళ్లతో నిండిపోయి ఉన్నాయి.ఎక్కడ నడవలేని పరిస్థితి ఏర్పడింది .తినడానికి తిండి లేదు.. ఉండడానికి గూడు లేదు.. తాగడానికి నీరు లేదు.. కట్టుకోవడానికి బట్ట లేదు.. ఎక్కడా కూడా తలదాచుకోలేని పరిస్థితి.. ఈరోజు విజయవాడలో ఏర్పడిందంటే గత పది రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల విజయవాడకు తీవ్ర నష్టం ఏర్పడింది.ఇప్పటికీ కూడా అధికారులు కొంతవరకు ప్రజలకు సహాయం చేస్తున్నప్పటికీ సహాయ చర్యలు అందనివారు ఇంకా ఎందరో ఉన్నారు.అలాంటి వారికోసం విజయవాడ ముప్పు ప్రాంతాలను పరిశీలించడానికి అక్షరవిజేత పత్రిక చైర్మన్ అండ్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ బి అనిల్ కుమార్ హైద్రాబాదు నుండి విజయవాడకి స్వయంగా చేరుకుని, మొదటగా ఇంద్రకీలాద్రి అమ్మవారిని తన బృందంతో దర్శించుకు న్నారు. అనంతరం తానే కార్ డ్రైవ్ చేసుకుంటూ విజయవాడ ప్రాంత ప్రజలను పరిశీలించడానికి వెళ్లారు. అక్కడ నుండి విజయవాడలో ముంపు కు గురైన కాలనీలను , గ్రామాలను వాటన్నిటినీ చాలా ఓపిగ్గా పరిశీలించారు. పరిశీలించిన వెంటనే దేవుడు ఎక్కడో లేడు మన దగ్గరే ఉన్నాడని ఆయన చలించిపోయారు. ఒక పక్క మూగజీవాలు ఎన్నో కొట్టుకుపోయాయి..ఇప్పటికే మృతుల సంఖ్య 46 మందికి చేరింది.ఇంకా కనబడిన మృతదేహాలు ఎన్నో ఉన్నాయి.చంటి పిల్లలతో గర్భిణీ స్త్రీలను చూసి ఆయన భావోద్వేగానికి గురయ్యారు.వారికి తినడానికి తిండి కూడా లేని స్థితి.. ఎటు చూసినా విజయవాడను నీరంతా ముంచేస్తుంది.వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకుని ఎంతోమందికి సహాయం చేసిన అన్నదాత విజేత జాతీయ పత్రిక చైర్మన్ అండ్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ బి అనిల్ కుమార్ దాదాపు 1200 మంది పైగా తన వంతు సహాయార్థంగా ఆకలితో అలమటిస్తున్న ప్రజలకు అన్నదానం చేశారు.గత వర్షాలకి పది రోజులుగా అన్నా క్యాంటీన్ అందుబాటులో లేదు.ఎప్పుడెప్పుడు తెరుస్తారని ఆకలితో అలమటిస్తున్న ప్రజలను చూసిన ఆయన.. వారు ఆకలితో అలమటిస్తున్న ప్రజల కోసం తక్షణమే విజయవాడలో ఉన్న అధికారులతో మాట్లాడి అన్నా క్యాంటీన్ లు సోమవారం ఉదయం ఓపెన్ చేయించారు.అక్కడితో ఆగక ఆయన దాదాపు రెండు అన్నా క్యాంటీన్ లను తెరిపించి ఈ ఒక్కరోజే 1200 మంది పైగా అన్నదానం చేసినటువంటి మహాదాత అక్షరవిజేత పత్రిక చైర్మన్ అండ్ చీఫ్ ఎడిటర్ డాక్టర్ బి అనిల్ కుమార్ అంతటితో ఆగకుండా మరో రెండు రోజుల పాటు అన్నదానం కార్యక్రమం కొనసాగించేలా ఏర్పాటు చేశారు. అవసరం అయితే అవసరంను బట్టి మరో వారం వరకు అన్నదానం పొడిగించాలని స్థానిక రిపోర్టర్లకు సూచించి హైదరబాద్ కు తిరిగి వెళ్ళారు.

## వరద బాధితులపై చేయి చేసుకున్న వీఆర్వో

# జయలక్ష్మి తీరుపై ప్రభుత్వం సీరియస్

### - విధుల నుంచి తప్పించిన కృష్ణా జిల్లా కలెక్టర్

అక్షర విజేత, విజయవాడ
వరద బాధితులపై చేయి చేసుకున్న వీఆర్వో జయలక్ష్మి తీరుపై ప్రభుత్వం సీరియస్ అయింది. వీఆర్వోను విధుల నుంచి తప్పిస్తున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ సృజన వెల్లడించారు. ఆమెకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. బాధితులతో సంయమనంగా వ్యవహరించాలని ఇప్పటికే చంద్రబాబు అధికారులకు సూచించారు. బాధల్లో ఉన్న బాధితులు ఓ మాట అన్నా.. ఓపిగ్గా సమాధానం చెప్పాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. అయినా పలువురు ఉద్యోగుల తీరు మారట్లేదు. దీంతో అలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠిన వ్యవహరిస్తోంది. మంచినీరు, ఆహారం తమ వీధిలోకి అందలేదని విజయవాడలో వరద బాధితులు ప్రశ్నించినందుకు వీఆర్వో జయలక్ష్మి ఒకరి చెంప పగలగొట్టారు. అక్కడితో ఆగకుండా పోలీసులు ముందే బాధితుడిని దుర్భాషలాడారు. నన్నే ప్రశ్నిస్తావా?అంటూ బాధితులపైనే అధికారులకు ఫిర్యాదు చేశారు. భోజనాలు, మంచినీరు అందటం లేదని ప్రశ్నించినందుకు ఇలా ఓ వీఆర్వో, వరద బాధితులపై చేయి చేసుకోవడం వివాదానికి దారి తీసింది. ఆమె వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఉన్నతాధికారులు ఆమెపై చర్యలు తీసుకున్నారు.

# వరదబాధితులకు చిన్నారుల అండ

### - 31 వేలు సేకరించి అందచేత

### - విద్యార్థుల చేయూతకు చలించిన చంద్రబాబు

అమరావతి,అక్షర విజేత,
ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విజయవాడ అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. ఎటు చూసినా హృదయ విదారక దృశ్యాలే. వరద బాధితులను ఆదుకోవడానికి సినీ, రాజకీయ.. పలు రంగాలకు చెందిన ప్రముఖులు ముందుకొచ్చి.. తమ వంతుగా విరాళాలు ప్రకటించారు. ఇందులో కొందరు నేరుగా సీఎం సహాయ నిధికి ట్రాన్స్‌ఫర్ చేయగా.. మరికొందరు నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్కులు అందజేశారు. ఇలా సామాన్యుల నుంచి సెలబ్రిటీ వరకూ విరాళాలు ప్రకటిస్తూ పెద్ద మనసు చాటుకున్నారు. అయితే.. తాజాగా ఓ మారుమూల గ్రామంలోని స్కూల్ చిన్నారులు.. వరద బాధితుల కోసం మేము సైతం అంటూ ముందుకొచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే చిట్టి చేతులతో పెద్ద సాయమే చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను ట్విట్టర్ వేదికగా షేర్ చేసిన సీఎం చంద్రబాబు ఎమోషనల్ అయ్యారు. ఓ మారుమూల గ్రామంలో స్కూల్ చిన్నారుల పెద్ద మనసు చూసి సీఎం చలించిపోయారు. ఈ వీడియో నిజంగా తన విషయంలో ఈ రోజును గొప్పగా మార్చింది అంటూ ఎక్స్ వేదికగా చంద్రబాబు ట్వీట్ చేశారు. పూర్తి వివరాల్లోకెళితే.. '

పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం, పడమర విప్పర్రు గ్రామంలోని శ్రీ విద్యా నికేతన్ పాఠశాలకు చెందిన ఈ చిన్నారులు పెద్ద వాళ్లకు కూడా ఆదర్శంగా నిలిచారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి తమ పాకెట్ మనీని విరాళంగా ఇచ్చి.. అసాధారణ కరుణను ప్రదర్శించారు. మొత్తం 31 వేల రూపాయలు సేకరించి అందించడం నిజంగా చాలా గ్రేట్. విద్యార్థుల్లో ఇలాంటి ఉదాత్తమైన విలువలను పెంపొందించడం పట్ల స్కూలు యాజమాన్యాన్ని అభినందిస్తున్నాను.అవసరం ఉన్న వారి పట్ల శ్రద్ధ వహించడం సాయం చేయడాన్ని వారికి బోధించడం చాలా గొప్ప విషయం. ఈ విలువలను విద్యార్థులు పాటించేలా చూసిన పాఠశాల యాజమాన్యాన్ని నేను అభినందిస్తున్నాను. ఇటువంటి సంఘటనలు మానవత్వంపై మన విశ్వాసాన్ని పునరుద్ధరిస్తాయి. దయగల, బాధ్యతగల పౌరుల నేతృత్వంలోని మంచి భవిష్యత్తును ఇలాంటి సంఘటనలు వాగ్దానం చేస్తాయి ' అని ట్విట్టర్‌లో చంద్రబాబు అభినందించారు.

## పౌర విమానరంగం అభివృద్ధి లక్ష్యంగా అడుగుల

### - 11, 12 తేదీల్లో భారత మండపం సదస్సుకు భారత్ ఆతిథ్యం

### - కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్

న్యూఢిల్లీ,అక్షర విజేత,
మెరుగైన వస్తు రవాణాతో పాటు, పరస్పర సహకారంతో పాటు, అనుభవాలను పంచుకోవడంపై దృష్టి సారించినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. భారత పౌర విమానయానాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఫీల్డ్, ఎయిర్ పోర్టులు, ప్రయాణ సౌకర్యాలు, ఫ్యూయల్, పౌర విమానయాన వ్యవస్థల అభివృద్ధిపై చర్చలు జరుగుతాయని చెప్పారు. పౌర విమానయానంపై ఢిల్లీలో రెండు రోజుల పాటు రెండో ఆసియా పసిఫిక్ సివిల్ ఏవియేషన్ మంత్రుల సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. కాగా, ముగింపు కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతారని తెలిపారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... ఈ నెల 11, 12 తేదీల్లో 'భారత మండపం' లో జరిగే సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొంటున్న 41 దేశాలకు చెందిన పౌరవిమానయాన శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. దేశంలో పౌర విమానయాన రంగం అభివృద్ధి, 41 దేశాల మధ్య విమాన సౌకర్యాలను మెరుగు పరచడంపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి పాకిస్తాన్ హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. చైనా హాజరుపై సంప్రదింపుల పక్రియ కొనసాగుతోందని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# సమస్యల వలయంలోయర్నగూడెం ఎస్సీ బాలుర వసతి గృహం

# హాస్టల్లో వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

## పెచ్చులూడుతున్న హాస్టల్ భవనం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నగూడెం సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం దుస్థితి ఇది. ఈ వసతి గృహంలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారు.
తమ బిడ్డల భవితకోసం ఉన్నత చదువులు చదివించాలనే తపనతో పిల్లలను వీడి దూరప్రాంతమైనా బాలుర వసతి గృహాల్లో చదివిస్తుంటారు తల్లితండ్రులుయర్నగూడెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ సిబ్బంది విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా సాకినా సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుడ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే హాస్టల్ పరిసరాలు నీటమునగడం భవనం స్లాబ్ పెచ్చులువూడి నీరుకారడం పరిసరాలు అపరిశుభ్రంగా వుండటం వల్ల 31సంఖ్య ఉన్న విద్యార్థులు రోగాల పాలయ్యే పరిస్థితి కానవస్తుందిఈ విషయంపై హాస్టల్ వెల్ఫేర్ అధికారి ని వివరణ కోరగాఈ సమస్య అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామని కలెక్టర్ఆదేశాల ప్రకారం అధికారులు హాస్టల్ వద్దకు వచ్చి పరిస్థితిని సమీక్షించారని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజశేఖర్ తెలిపారప్రభుత్వం విద్యార్థుల వసతిగృహానికి సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని. ప్రమాదం జరగకుండా భవనం స్లాబ్ ను మరమ్మతులు చేపట్టి విద్యార్థులను కాపాడాలని. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు









# ప్రకాశం బ్యారేజీపై కుట్రలు చేసినవారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదు: ప్రత్తిపాటి





విజయవాడలో మంత్రి అచ్చెన్నాయుడితో కలిసి సహాయ చర్యలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి

**అక్షర విజేత చిలకలూరిపేట**
ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 13.08 లక్షల ఎకరాలకు సాగునీరు, ఎంతోమందికి తాగు నీటిని అందించే వరప్రదాయిని లాంటి ప్రకాశం బ్యారేజీపై కుట్రలు చేసిన వాళ్లు ఎవరైనా, ఎంత టి స్థాయిలో వదిలిపెట్టకూడదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరి పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఒకవైపు వరద గుప్పిట చిక్కుకున్న విజయవాడ నగరాన్ని ఎలా కాపాడాలా అని ప్రభుత్వం ఆలోచిస్తుంటే, గేట్లు కూల్చాలని ప్రయత్నించిన వారి మనస్తత్వాల గురించి ఆలోచిస్తేనే ఆందోళనగా అనిపిస్తోందన్నారు. ప్రమాదం తప్పింది కాబట్టి సరిపోయింది గానీ, లేదంటే ఆ ప్రమాదాన్ని కూడా రాజకీయం చేసి ప్రభుత్వాన్ని దోషిగా నిలబె ట్టాలన్నదే వారి ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ముంపు ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడుతో కలసి సోమవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యటించారు. బాధితుల దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 45వ డివిజన్ పరిధిలోని సితార కూడలి, కబేళా సెంటర్, జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో ప్రస్తుత పరిస్థితులు పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు పూర్తిస్థాయిలో ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బాధిత కుటుంబానికి నిత్యావసర సరకులు అందేలా చూడాలన్నారు. బాధితులకు పంపిణీ చేస్తున్న నిత్యావసర సరకుల నాణ్యత పరిశీలించారు. రామరాజ్యం నగర్, చనుమోలు వెంకట్రావు వంతెన వద్ద పూడికతీత పనులను పరిశీలించారు. వరద నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టిన బోట్లలో మూడు ఒకరివే కావడం, వారంతా వైకాపా పెద్దల అనుచరులు, సన్నిహితులు కావడం కాకతాళీయం అనుకోలేమన్నారు. ప్రమాద తీవ్రతను గమనించిన క్రిమిన ల్ కేసులు పెట్టడం మంచిదైందని, పూర్తి నిజానిజాలు నిగ్గు తేల్చాలన్నారు. విపత్తు సమయంలో అసలు ఇలాంటి ఆలోచనలు వారికి ఎలా వచ్చాయో అర్థం కావడం లేదని, ఇకపై ఇలాంటి శక్తుల పై అన్ని విభాగాల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఏదో ఒకటి చేసి సమాజంలో అలజడి, అశాంతి, భయాందోళనలు రేకెత్తించి రాజకీయ లబ్ది పొందాలని చూసే వారి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ

# శతజయంతి వార్షికోత్సవాలను జయప్రదం చేయండి ....

**పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఎ. మారుతి వరప్రసాద్**

**వేలూరు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన నాయకులు**

**అక్షర విజేత వేలూరు**చిలకలూరిపేట : భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామంలో సిపిఐ జెండాను పల్నాడు జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ ఏ మారుతి వరప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్మారక స్థూపం వద్ద , అమరజీవి కామ్రేడ్ బొంతా దానియేలు సమాధి వద్ద చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్చార్జి కార్యదర్శి కామ్రేడ్ నాగబైరు రామసుబ్బాయమ్మ పూలమాలను వేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ తాళ్లూరి బాబురావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొని మాట్లాడారు. బహిరంగ సభకు ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారులు బొంతా అయమ్మరావు విప్లవ గేయాలు ఆలపించారు.సభలో ఏ. మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ మనదేశంలో 1925 వ సంవత్సరంలో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ నాటి స్వతంత్ర ఉద్యమ పోరాటం నుంచి అనేక ప్రజా రైతాంగ సాయుధ పోరాటాలను , ఉద్యమాలను ముందుండి నడిపించడమే కాకుండా ఈ దేశంలో బలహీన వర్గాల, కార్మిక కర్షక హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని ఆయన అన్నారు. 2024 డిసెంబర్ 26వ తేదీ నాటికి పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ నిర్వహించిన అనేక ప్రజా పోరాటాలలో ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల కోసం అర్పించడం జరిగిందని అన్నారు. 1954వ సంవత్సరం కాలంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో, శ్రీకాకుళ గిరిజన ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉన్న నేపథ్యంలో వేలూరు గ్రామానికి చెందిన ఆళ్ల వెంకయ్య, గడ్డం మోషే, కట్టా దామోదరం, కాకాని రామచంద్రయ్య మొదలగు ఆరుగురు పార్టీ నాయకులను అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం కాల్చి చంపడం జరిగిందని అన్నారు. ఆరుగురు అమరవీరులను ఈ దేశానికి అందించిన ఘనమైన చరిత్ర వేలూరు గ్రామానికి ఉందని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ మొట్టమొదటి శాసనసభ్యులు కామ్రేడ్ కరణం రంగారావు, కరణం నర్సింగరావు, బొర్రా వెంకటసుబ్బయ్య, పఠాన్ దరియా ఖాన్, చౌటపల్లి అంకయ్య, జంపని వెంకటేశ్వర్లు , బొంతా దానియేలు గ్రామంలో పార్టీ ఆవిర్భావానికి ఎంతో కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఆనాడు వేలూరు గ్రామానికి చెందిన అనేకమంది పార్టీ నాయకులను పార్టీ సభ్యులను అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వాలు అరెస్టులు చేసి చిత్రహింసలకు గురి చేయడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ గ్రామంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయినప్పటి నుంచి నేటి వరకు అరుణ పతాకాన్ని మొక్కవోని ధైర్యంతో అరెపరెపలాడిస్తున్న రెడ్ విలేజ్ వేలూరు గ్రామమేనని ఆయన కొనియాడారు. సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ కాసా రాంబాబు మాట్లాడుతూ భవిష్యత్తులో జరగనున్న ప్రజా పోరాటాలు ఉద్యమాలలో యువత విద్యార్థులు కార్మికులు కర్షకులు అగ్ర భాగాన నిలబడి ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ న్యాయవాది సిపిఐ నాయకులు కామ్రేడ్ రావిపాటి వెంకటేశ్వరరావు (%=ఎ%) మాట్లాడుతూ ఎన్ని రాజకీయ పార్టీలు వచ్చిన పేదల పక్షాన పోరాడేది మాత్రం సిపిఐ అని అన్నారు. ఎన్నికలలో గెలుపోటములను బేరీజు వేసుకోకుండా గెలిచినా ఓడిన సామాన్యుల సమస్యల కోసం సమరశీల పోరాటాలు నిర్వహించేది మాత్రం భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని గుర్తు చేశారు. యువత ,విద్యార్థులు ,మహిళలు ,కార్మికులు, భారత కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చి భవిష్యత్తులో నిర్వహించే ప్రజా పోరాటాలకు వెన్నుదన్నుగా నిలవాలని తెలిపారు. సభానంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ పార్టీ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పేలురి రామారావు, ఆరాధ్యుల రామకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, మూసాబోయిన వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య నాయకురాలు సుబ్బాయమ్మ, వేలూరు గ్రామ సిపిఐ కార్యదర్శి కందిమళ్ల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు సురభి రాజు, గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, ఎంపరాల సత్యం,ఏఐవైఎఫ్ పలనాడు జిల్లా ఇన్చార్జి షేక్ సుభాని , సిపిఐ నాయకులు తంగిరాల జీవరత్నం, వంజా పౌలు, ఏలికా శ్రీను, బొంతా రాజారావు, బొంతా శేషయ్య, షేక్ నన్నే, షేక్ ఇబ్రహీం, వాసిమళ్ళ దేవరాజు, వంజా భగత్, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు సురభి గుండమ్మ, బొంతా దేవరాజు , బొంతా కోటేశ్వరరావు , ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు రాంకూరి ఆదాం, బొంతా చైతన్య, చౌటపల్లి శ్రీను, బొంతా రవికుమార్ , వేలూరు గ్రామ ఏఐవైఎఫ్ యూత్ నాయకులు బొంతా మధు, బొంతా నాగరాజు, సురభి అశోక్, ఈపూరి నాని, బొంతా ఇమ్మానుయేలు , బొంతా మోషే, బొంతా సన్నీ, వేలూరు గ్రామ లెనిన్ యూనిట్ సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ బొంతా భగత్ సింగ్, వేలూరు గ్రామ సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# చవితి వేడుకల్లో అశ్లీల నృత్యాలు

# ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

# జిల్లా ఎస్పీ డి నరసింహా కిషోర్



**అక్షర విజేత, నల్లజర్ల** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల పోలీస్ స్టేషన్లో సందర్శించిన జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్. సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూవినాయక ఉత్సవాలు ముగింపు సందర్భంగా జరిపేనిమజ్జన కార్యక్రమాలలో అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు.పోలీసు శాఖ నిబంధనలకు అనుగుణంగానే ఉత్సవాల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలి. అని అన్నారుపరిమితికి మించి సౌండ్ బాక్స్ లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాంతుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున లైటింగ్ ఏర్పాట్లు చేసే సమయంలో జాగ్రత్తలు తగిన తీసుకోవాలి. అని సూచించారునిమజ్జనం సమయంలో జరిగే ప్రమాదాలకు నిర్వాహకులే బాధ్యత వహించాలన్నారు.కాలువల వద్ద నిమజ్జనం చేసేటప్పుడు తగు చర్యలు తీసుకునే నిమజ్జనం ఏర్పాటు చేసుకోవాలివర్షాల ప్రభావంతో కాలువ గట్లు ప్రమాదకరంగా ఉన్నాయి దీనిని దృష్టిలో ఉంచుకొని ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ కోరారు.

# అన్నదాతను నిండా ముంచిన... ఐదేళ్ల అలసత్వం

# డ్రెయిన్ల నిర్వహణను పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

**నాటి వైసీపీ తప్పులే నేడు రైతులపాలిట శాపం.**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

అక్షర విజేత చిలకలూరిపేట

ఐదేళ్ల వైసీపీ పాలనలో మురుగునీటి కాలువల నిర్వహణను గాలికి వదలివేయడంతోనే ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కష్టాలకు కారణమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పంట నీటి మునిగిందని, గతేడాది చివరిలో మిగ్‌జాం తుపాను దెబ్బకు పొలాలన్నీ నీట మునిగాయని. అప్పట్లో వర్షాలు తగ్గిన మూడు రోజు తర్వాత కూడా ముంపునీరు బయటకు పోలేదని గుర్తు చేశారు. వ్యవసాయంలో సాగునీటి కాలువలు ఎంత ముఖ్యమో.. మురుగునీటి పారుదల వ్యవస్థ కూడా అంతే కీలకమని,ఇంతటి ముఖ్యమైన మురుగునీటి కాలువల నిర్వహణను గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దీని ఫలితంగానే అన్నదాతలకు అపార నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.

## నాటి వైసీపీ తప్పులే నేడురైతులపాలిట శాపం

డ్రెయిన్ల నిర్వహణ, మరమ్మతుల కోసం గత వైసీపీ ప్రభుత్వానికి ఎన్నోసార్లు ప్రతిపాదనలు పంపినా, అత్యవసరంగా చేయాల్సిన పనులకు నిధులివ్వాలని వేడుకున్నా అయినా స్పందించలేదని, నాటి అలసత్యమే నేటి రైతులను నిండా ముంచిందని పేర్కొన్నారు. మైనర్ డ్రెయిన్లు ఆక్రమణల్లో ఉండడం, చెత్తంతా అందులో వేయడం, ప్రధాన డ్రెయిన్లలో కనీసం పిచ్చి మొక్కలనూ తొలగించకపోవడంతో అవి రూపురేఖలు కోల్పోయాయని చెప్పారు. ఈ నేపథ్యంలో వరదకు ప్రవాహం ముందుకెళ్లే వీల్లేక గ్రామాలు, పొలాలను ముంచెత్తాయని, . ఎక్కడికక్కడ కట్టలు తెగిపోయి, డ్రెయిన్లకు పెద్ద సంఖ్యలో గండ్లు పడ్డాయని వివరించారు. . తక్షణ మరమ్మతులు చేయడానికి వీల్లేని పరిస్థితులుండడంతో ఆరు రోజులుగా పంటలన్నీ నీటిలోనే నానుతున్నాయన్నారు. నాటి వైసీపీ పాపం.. నేటి రైతుల పాలిట శాపంగా మారి లక్షలాది ఎకరాల్లో పంట నీట మునిగిందని వెల్లడించారు. డ్రెయిన్లలో పూడిక పేరుకుపోయి.. పిచ్చిమొక్కలు పెరిగి వరద నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి పొలాలు మునిగిపోయాయని, ఇందువల్లే వరదొచ్చి ఆరు రోజులైనా నేటికీ పొలాలు ముంపులోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని సరిచేయడానికి కూటమి అధికారంలోకొచ్చాకే అంచనాలు వేసిజలవనరులశాఖ అధికారులు ప్రభుత్వానికి పంపారని, ఆమోదం లభించి, పనులు ప్రారంభించేలోపే వరదలొచ్చి పంటలను ముంచేశాయని తెలిపారు.నాడు వైసీపీ పాలకులు చేసిన తప్పులు ప్రజలకు శాపంగా మారాయని పేర్కొన్నారు.



# ఐదువేల రూపాయల విలువచేసే ఇన్సులిన్ సిరంజీలు అందజేత

# దాతృత్వం చాటుకున్న నల్లజర్ల జనసైనికులు

అక్షర విజేత, నల్లజర్ల

మానవ సేవయే మాదవ సేవ అన్న మహోన్నత మాటను నిజం చేస్తూ నల్లజర్ల జనసేన నేతలు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. నల్లజర్ల ప్రభుత్వాసుపత్రికి అత్యవసరమైన ఇన్సులిన్ సిరంజీల కొరతను తెలుసుకున్న నల్లజర్లకు చెందిన జనసేన గోపాలపురం నియోజకవర్గ ఐ.టి కో ఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్ తక్షణమే స్పందించారు. తమ జనసైనికులైన నల్లజర్ల పట్టణ జనసేన అధ్యక్షులు ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి కటారి సాయి తేజతో కలిసి దాదాపు 5 వేల రూపాయల విలువైన కుక్కకాటు, పిల్లికాటు, కోతికాటు వంటి వాటికి అవసరమైన ఇన్సులిన్ సిరంజీలు పది బాక్స్ లు ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ తెల్లం గంగాధరరావు, డాక్టర్ మహ్మద్ సిరాజ్ ఉద్దీన్ లకు అందజేశారు. ఆసుపత్రికి అవసరమైన ఎటువంటి సహకారమైనా అందజేయడానికి తాము ఎప్పుడు ముందుంటామని జనసేన నేతలు ప్రకటించారు. ఎంతో దాతృత్వంతో ముందుకొచ్చిన జనసేన నాయకులను ఆసుపత్రి తరపున వైద్య ఉద్యోగుల సంఘం నేత జీ.వీ.వీ.ప్రసాద్



అభినందించారు.

# అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

రాయదుర్గం నియోజకవర్గం:- గుమ్మగట్ట మండలంలోని పులకుంట గ్రామంలో నందిని అనే యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. యువతి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గోనబావి గ్రామానికి చెందిన వడ్డే రామాంజనేయులు కూతురు నందినిని పులకుంట గ్రామానికి వడ్డే నగేష్ కు ఇచ్చి నాలుగు నెలల క్రితం ఇచ్చి వివాహం చేశారు. పెళ్ళైన కొద్ది రోజులకే బార్య, భర్త ల మద్య మనస్పర్ధలు వచ్చి తరచూ గొడవ పడేవారు. పెద్ద మనుషులు పంచాయతీ చేసి సర్ధిచెప్పారు. అయితే సోమవారం ఉదయం టాయిలెట్ వద్ద అపస్మారక స్థితిలో పడిఉండగా రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి చేరుకున్నారు. కాగా తమ కూతురిని అల్లుడు కుటుంబ సభ్యులే కొట్టి చంపేశారని ఆరోపించారు. పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.



# వరద బాధితుల కొరకు విరాళాల సేకరణ

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి విభాగాల నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు , ఎన్సిసి క్యాడేట్లు ఇటీవల సంభవించిన విజయవాడ బెజవాడ వరదలకు సంబంధించిన బాధితుల కొరకు విరాళాలు సేకరించడం మొదలుపెట్టారు. ఈ విరాళాలను వారం రోజులపాటు రాయదుర్గం పట్టణంలోని వివిధ విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రజల నుంచి విరాళాలు సేకరించి ముఖ్యమంత్రి సహాయనిధికి పంపడం జరుగుతుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా" కె.లక్ష్మీనారాయణ తెలియజేశారు. ప్రజలు సహకరించి మంచి మనసుతో విరాళాలు అందించవలసిందిగా ఎన్సిసి సీటీవో జక్కల కిరణ్ మరియు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జి. కోదండరాములు సి. దొడ నాగప్ప డి . నారాయణ తెలిపారు





## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





అక్షర విజేత, కొవ్వూరు

విజయవాడ వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అధైర్య పడవద్దని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు సోమవారం నాడు.విజయవాడ డివిజన్ 20 - కృష్ణలంక - రణధీర్ నగర్ సచివాలయం నెం. 99, 100, 101, 102, 103 లో. వరద ముంపు ప్రాంతాల్లో. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. పర్యటించి ప్రాంత ప్రజల ఇంటివద్దకు వెళ్లి వారి ఆరోగ్యం, క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరావు భరోసా ఇచ్చారు.

## అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





అక్షర విజేత, కొవ్వూరు

విజయవాడ వరద ప్రభావిత ప్రాంతమైన 20 డివిజన్, కృష్ణలంక, రణధీర్ నగర్ సచివాలయం నెం. 102 లో. అన్నా క్యాంటిన్ ను సందర్శించిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరావు అక్కడ భోజనం చేస్తున్న వరద బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్లో పరిశీలించి నిర్వాహకుల కు పలు సూచనలు చేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు.

## శ్రీశైలం క్షేత్రంలో విభూతిధారణ పున:ప్రారంభం

అక్షరవిజేత, శ్రీశైలం :

శ్రీశైల ఆలయంలోకి ప్రవేశించే భక్తులకు విభూతిధారణ చేయించే సంప్రదాయాన్ని కార్యనిర్వాహణాధికారి డి. పెద్దిరాజు సోమవారం ఉదయం దర్శనం క్యూకాంప్లెక్స్ దగ్గర పున ప్రారంభించారు.గతంలో అమలులో ఉన్న ఈ కార్యక్రమం కోవిడ్ సమయములో నిలుపుదల చేయడం జరిగింది.ఆలయ సంస్కృతీ సంప్రదాయాలపై భక్తులందరికీ మరింత అవగాహన కల్పించాలనే సంకల్పముతో ఈ విభూతిధారణ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశపెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానర్చకులు హెచ్. వీరయ్యస్వామి,సహాయ కార్యనిర్వహణాధికారులు హరిదాసు,ఐ.ఎన్.వి.మోహన్, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు,పర్యవేక్షకులు టి. హిమబిందు తదితరులు పాల్గొన్నారు.



# సీఎండీ కేఎస్ పీవీ లే అవుట్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**అక్షర విజేత, గోకవరం.**
స్థానిక తంటికొండ రోడ్డు లోని సీఎండీ కేఎస్ పీవీ లే అవుట్ లో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. సీఎండీ కె ఎస్ పి వి లేఅవుట్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మొదటి రోజు రామసేన ట్రెజరర్ మామిడి వీర వెంకట సత్యనారాయణ (అయ్యప్ప ), శ్రీమతి దేవి దంపతులచే అర్చకులు డాక్టర్ వల్లూరు జగన్నాథం శర్మ ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రెండోవ రోజు రామసేన సభ్యులు ఇనకోటి బాపన్న దొర, శ్రీమతి సూర్యకాంతం, మూడవ రోజు సోమవారం తామర్ల రాంబాబు శ్రీమతి పద్మ దంపతులచే అర్చకులు పూజ కార్యక్రమం నిర్వహించారు. సీఎండీ కె ఎస్ పి వి లే అవుట్ లోని వినాయకుని మండపనికి చుట్టు పక్కల భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు..ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోను వాడ వాడల వినాయక చవితి ఉత్సవాలు ఎంతో వైభవంగా, సందడిగా జరుగుతున్నాయని అన్నారు. భక్తులు ఎంతో నిష్ట, నియమాలతో వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అలాగే గ్రామంలోని పలు గణేష్ మండపాలు, వేడుకల ఏర్పాటుకు తమ



రామసేన సంస్థ తరపున సహాయ, సహకారాలు అందించామని తెలిపారు..ఈ కార్యక్రమం లో రామసేన ఉపాధ్యక్షులు వరసాల ప్రసాద్,సంయుక్త కార్యదర్శి డా వల్లూరి జగన్నాధ రావు శర్మ,మామిడి వీర వెంకట సత్యనారాయణ,కట్ట నూకేశ్వరా విజయ కళ్యాణ్,తొరం తేజ కిరణ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు

## భక్తాదులకు అన్నదానం నిర్వహించిన కోతిగుట్ట వాసులు





**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోని కోతి గుట్ట ఏరియాలో గత మూడు రోజుల నుండి వినాయక ఉత్సవాలను వార్డు ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చివరి రోజు కావడంతో వేల సంఖ్యలో వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం. కోతి గుట్ట వాసులు అమృత వాటర్ ప్లాంట్ రఘునాథ్ రెడ్డి, గ్రా ఉమెన్ రైట్స్ జిల్లా సెక్రెటరీ బజంత్రీ లోకనాథ డ్రైవర్ రామాంజనేయులు, బి సుధా మోహన్ సద్గురు బ్రిక్స్ నాగభూషణం, గంగాధర్ శెట్టి, కసందుల శ్రావణ్ కుమార్, నవీన్ కుమార్ కసందుల సత్తి తిప్పేస్వామి రాయుడు భక్తాదులు , ప్రజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి నిమగ్నం రోజు వాసి రఘునాథ్ రెడ్డి, స్వామి వారి లడ్డును 9000 రూపాయలకు వేలంలో కైవసం చేశారు అనంతరం భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఊరేగింపుగా గంగాదేవి చెంతకు చేర్చడానికి కోతిగుట్ట వాసులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు

# విజయవాడలో సాధారణ పరిస్థితులు వచ్చే వరకు విశ్రమించేది లేదు: ప్రత్తిపాటి

## వరద బాధితులకు అందుతున్న సాయాన్ని చంద్రబాబుకు వివరించిన ప్రత్తిపాటి

**అక్షర విజేత చిలకలూరిపేట**
ముంపు బారిన పడిన విజయవాడ నగరంలో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాల అధికారులెవరూ విశ్రమించరాదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సహాయచర్యలను యజ్ఞంలా భావించి, ప్రతిబాధితుడికి సాధ్యమైనంత సాయం అందించాలని ఆయన సూచించారన్నారు. విజయవాడ 45వ డివిజన్‌లోని కబేళా సెంటర్‌లో సీఎం చంద్రబాబు పర్యటించారు. పరిస్థితిని పర్యవేక్షించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారం రోజులుగా అక్కడే సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్న ప్రత్తిపాటి బాధితులకు అందుతున్న సాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా కబేళా సెంటర్‌లో నిత్యావసరాల పంపిణీని సీఎం చంద్రబాబు పరిశీలించారు. వస్తువులన్నీ సరిగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. వరద బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటికి సూచించారు. వరద బాధితులకు అవసరమైన వాటి గురించి ఎప్పటికప్పుడు తనకు సమాచారం ఇస్తూ సత్వరమే పరిష్కరిస్తున్నారని ప్రత్తిపాటిని అభినందించారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని చంద్రబాబు చెప్పారు. మంత్రులు, అధికారులు కూడా బురదలోనే పనిచేస్తున్నారని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బుడమేరు గట్లను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అనంతరం 45వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య పనులను ప్రత్తిపాటి పర్యవేక్షించారు. కాల్వల్లో



మురుగు, రోడ్లపై చెత్తను తొలగించాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.

# యర్నగూడెం బస్ స్టాండ్ పరిసరాలను పరిశీలించిన ఎస్ఐ సుబ్రహ్మణ్యం

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామంలో ఉన్న ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులు అవస్థలు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారడంతో. స్పందించిన దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం. సోమవారం సాయంత్రం బస్టాండ్ పరిసర ప్రాంతాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని దేవరపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.



# సరిత మృతికి కారకులైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

## ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ తాలూకా కార్యదర్శి పార్వతి




**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం :-గుమ్మగట్ట మండలం గత మొన్నటి రోజున ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని బోయ సరిత కాలేజీ కు తల్లిదండ్రులు బస్సు ఎక్కి పంపించారు మరుసటి రోజున వడ్డేపల్లి టోల్ ప్లాజా అడవి పరిసర ప్రాంతాల్లో విగత జీవి గా పడి ఉండడం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది ఇప్పటికే దేశవ్యాప్తంగా కావచ్చు రాష్ట్రవ్యాప్తంగా కావచ్చు ఆనాటి రిషితేశ్వరునికి మొదలుకొని నేడు బోయ సరిత వరకు కూడా ప్రేమించలేదని ఒకడు మాట్లాడలేదని ఒకడు నన్ను పెళ్లి చేసుకోవాలని ఒకడు విద్యార్థినిలను పలు చోట్ల లైంగికంగా వేధిస్తూ ఎక్కడపడితే అక్కడ మానవ మృగాల వేటలో అశువులు బస్తున్న విద్యార్థినిలు మహిళలు చిన్నపిల్లలు ఎంతమందో వీరిలో మానవ మృగాలకు శిక్ష పూర్తిగా పడేది కొంతమందికి మాత్రమే మళ్లీ బెయిల్ మీద బయటకు వచ్చి అనేక రకాల అఘాయిత్యాలు అత్యాచారాలు చేస్తున్న వారు ఎంతమందో మహిళలకు విద్యార్థినిలకు దిశా చట్టం ఫోక్సో చట్టం నిర్భయ చట్టం అనేక రకాలు చట్టాలు తెచ్చిన మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మహిళా కమిషన్ కూడా పూర్తిగా విఫలం చెందాయి తన ఉన్నత చదువుల కోసం జీవిత కోసం తల్లిదండ్రుల ప్రతి నిమిషం కష్టపడుతూ తనకో ఉద్యోగం వచ్చేంతవరకు మంచిగా చదివించి ఒక అయ్యా చేతిలో పెట్టాలని ఆలోచించిన తల్లిదండ్రులకు కూతురు మృతి తో తీవ్ర ఆవేదన మిగిలింది దీనికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి ఇందులో అతను ఒక్కడే ఇంకా వేరే ఎవరైనా సహకరించారా అన్నీ అనేటువంటి ఆలోచనలను విద్యార్థిని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు దీనిపై అనంతరం జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ గా డిమాండ్ డిమాండ్ చేశారు విద్యార్థిని మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా కావొచ్చు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాలను వామపక్ష ప్రజా సంఘాలను కలుపుకొని మహిళా సమైక్యగా ఆందోళనకు పిలిపిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి పోలీస్ యంత్రాంగానికి హెచ్చరించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న తాలూకా మహిళా సమైక్య సహాయక కార్యదర్శి లక్ష్మిఉపా అధ్యక్షులు స్వాతి గంగోత్రి తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం ఆలయ పవిత్రతను కాపాడండి

## - మాజీ మంత్రి గల్లా అరుణకుమారి

**అక్షర విజేత , చిత్తూరు బ్యూరో** రాష్ట్ర మాజీ మంత్రి గల్లా అరుణకుమారి కాణిపాకం దేవస్థానం వద్ద జరుగుతున్న అక్రమాలపై కలెక్టరు పూతలపట్టు ఎంఎల్ఏ లకు సోమవారం లేఖ రాశారు. రాష్ట్రములో ప్రసిద్ధి చెందిన దేవాలయాలలో కాణిపాకం శ్రీ వర సిద్ధి వినాయక స్వామి దేవాలయము ఒకటిగా పేరొందిన విషయం మన అందరికి తెలిసిందే. రాష్ట్ర, దేశ, విదేశాలనుండి వేలాది మంది భక్తులు ప్రతి రోజు స్వామి వారి ని దర్శించుకొని తమ మొక్కులను తీర్చు కుంటున్నారు. అలాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, భక్తి బావాలు పెంపొందించేలా ఆలయ పరిసరాలను ( సుమారు 500 ల మీటర్ల విస్తీర్ణంలో) తీర్చి దిద్దవలసిన అవసరం ఎంతైనా ఉన్నదీ. ప్రస్తుతం ఈ ఆలయం నుండి అగరంపల్లి వద్ద గల ఆర్చి వరకు మరియు ఐరాల క్రాస్ వద్ద కొత్తగా నిర్మించిన ఆర్చి వద్ద వివిధ రాజకీయ నాయకుల బ్యానెర్లతో వ్యాపార ప్రకటనలతో నిండి ఉన్నది. దీనివలన భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. నేను మా కుటుంబ సభ్యులతో కలిసి ఆ దారిలో వెలుతూ ఈ వింత పోకడలను చూసినప్పుడల్లా మనసుకు కష్టం కలుగుతున్నది. నేను చంద్రగిరి గా, మంత్రి గా ఉన్నప్పుడు ఈ ఆలయ పరిసరాలనుండి ఆర్చి ముందు వరకు ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు గాని, రాజకీయ మరియు వ్యాపార బ్యానెర్లను ఉంచ రాదని తీర్మానం చేయించి అమలుచేయడం జరిగినది.ముఖ్యమంత్రులు వచ్చినప్పుడు కూడ ఈ నియమాన్ని పాటించడం జరిగింది. ఇందుకు ఆలయ ఉభయదారులు, వివిధ రాజకీయ పక్షాలు మరియు అన్ని వర్గాల ప్రజలు తమ పూర్తి సహకారాన్ని అందించడం జరిగింది. తద్వారా భక్తులు భక్తి భావంతో గుడికి వచ్చి స్వామిని దర్శించుకొని ఆనందంగా తిరిగి వెళ్లే వారు. గత కొన్ని సవత్సరములుగా తిరిగి ఆలయ పరిసర ప్రాంతాల పవిత్రత దెబ్బతినే విధంగా వివిధ రాజకీయ మరియు వ్యాపార బ్యానర్లతో నిండి ఉన్నది. ఇంత జరుగుతున్న ఆలయ అధికారులుగాని స్థానిక పోలీసులు గాని ప్రభుత్వ అధికారులుగాని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.రాష్ట్ర, దేశ, విదేశాలనుండి వచ్చే భక్తుల మనోభావాలను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నది ఇందుకు గాను ఆలయ పరిసర ప్రాంతాలు భక్తి భావాలతో ఉట్టి పడేలా తీర్చిదిద్ద వలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కావున కలెక్టరు, మరియు స్థానిక ఎంఎల్ఏ గారు సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసి ఆలయ పరిసర ప్రాంతాలలో ఎటువంటి రాజకీయ కార్యకలాపాలకు మరియు బ్యానర్లకు చోటు ఇవ్వకుండా భక్తి పారవశ్యం పెంపొందించే విధంగా వెంటనే తగు చర్యలు తీసుకొనగలరని కోరుకుంటున్నాను, అని తెలియజేశారు.



# 17వ వార్షిక మహాసభ విజయవంతం చేయండి

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని సమైక్యాంధ్ర భవన్లో విలేకరుల సమావేశంలో ఒక ప్రకటన. జన విజ్ఞాన వేదిక 17వ వార్షిక మహాసభలు ఈనెల 14. 15. తారీకుల్లో అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ కార్యదర్శి మురళీధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెంచె లక్ష్మీనారాయణ జిల్లా కోశాధికారి మహమ్మద్ జిలాన్ తెలిపారు. సోమవారం స్థానిక సమైక్యాంధ్ర భవన్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞాన ప్రచార సంస్థగా ఆరోగ్య, విద్యా రంగాల్లో 35 ఏళ్లుగా ప్రచారం చేస్తున్న జన విజ్ఞాన వేదిక ప్రజల సామాజిక జీవితంలో అత్యంత ప్రభావాన్ని చూస్తున్న సంస్థగా వెలుగునిందని తెలిపారు. ఒక పౌర సంస్థగా సాక్షరతా ఉద్యమం, వైజ్ఞానిక కళాయాత్రలు ,సారా వ్యతిరేక ఉద్యమం ,చెకుముకి సైన్స్ సంబరాలు ,మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు, పోరాటాలు ,ఉపాధ్యాయ శిక్షణలు, మహిళా సాధికార పోరాటాలు నిర్వహించిన సంస్థగా జన విజ్ఞాన వేదికకు గుర్తింపు ఉందని గుర్తు చేశారు. ప్రజల సహకారంతో నిర్వహించిన ఉద్యమాలు పోరాటాలు గుర్తు చేసుకుంటూ యువతను ప్రజా శాస్త్రీయ ఉద్యమాలకు దగ్గరగా చేర్చేందుకు స్ఫూర్తి నింపేందుకు ఈ మహా సభలు ఉపయోగపడతాయని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 400 మంది ప్రతినిధులు హాజరు అవుతారని తెలిపారు . జి ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఈ మహాసభలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



ఎస్కే శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మానవ హక్కుల సంఘం నేత చంద్రశేఖర్ ప్రఖ్యాత సైంటిస్ట్ సవ్యసాచి ముఖర్జీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు బ్రహ్మారెడ్డి తదితరులు హాజరవుతారని యువత విద్యార్థులు మేధావులు భారీ సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు ఈ సమావేశంలో రాయదుర్గం అధ్యక్షులు ఈరన్న కార్యదర్శి జగదీష్ యువత కన్వీనర్ రాఘవేంద్ర అధ్యక్షుడు మంతేష్ తదితరులు పాల్గొన్నారు

# వెళ్లిరావయ్యా ఓ బొజ్జ గణపయ్యా
# రామసముద్రం అక్షర విజేత సెప్టెంబర్ 9

**అక్షర విజేతరామసముద్రం** మండలపరిధి లోని కేంద్రంలోని బజారు వీధి తిరుమలరెడ్డిపల్లె, గుంతలపేట, మట్లవారిపల్లె, మినికి నరసాపురం, ఊలపాడు దిన్నిపల్లె, మానేవారి పల్లె పెద్ద కురప్పల్లె లో అంగరంగ వైభవంగా బొజ్జ గణపయ్యావారికి నిమజ్జనం జరిగింది,యువకులు ఎంతో సంతోషంగా రంగులు చళ్ళుకొని వినాయకస్వామిని గ్రామ పురవీదుల్లో ఊరేగింపు చేశారు,గ్రామాల్లో బాణా సంచాలు కాల్చి బళ్లారి డ్రమ్స్ వాధ్యాలు మధ్యయువకులు డాన్స్ వేసుకొని మహా గణపతి స్వామిని ఊరేగింపు , యువకులు మహిళలు రంగులు చళ్ళుకొని సంతోషంగా వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో చెరువులో వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది.తిరుమలరెడ్డి పల్లె గ్రామం లో గ్రామ పెద్ద దామోదర్ రెడ్డి గౌతమి దంపతులు నిమిజ్జనం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ కె భరత్,కె వెంకట్,గణేష్ కుటింబీ కులు భక్తులకు గొప్ప అన్నదానం నిర్వహించారు.



# కోటనందూరు మండలంలో పరవళ్ళు తొక్కిన
# తాండవ నదిభద్రతా చర్యలు పర్యవేక్షించిన సీఐ చెన్నకేశవ

**అక్షర విజేత కోటనందూరు.**

కోటనందూరు మండలంలో తాండవ నది ఉధృతంగా ప్రవహించడంతో తుని రూరల్ సీఐ చెన్నకేశవ భద్రత చర్యలను పర్యవేక్షించారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు తాండవ జలాశయం ఎగువ ప్రాంతం నుండి వచ్చిన వరద నీరు జలాశయం నుండి స్పిల్ వే గేట్లు ఎత్తి క్రిందికి విడుదల చేశారు. అల్లిపూడి కోటనందూరు బొద్దవరం అగ్రహారంలో మీదుగా తాండవ నీరు ప్రవహిస్తుంది. సోమవారం 8931 క్యూసెక్కుల నీరు వదలడంతో అల్లిపూడి కోటనందూరు తాండవ నదిలో ఉన్న బ్రిడ్జిలపై నుండి నీరు ప్రవహించడంతో తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేసి భద్రత చర్యలు తీసుకున్నారు. బ్రిడ్జి రెండు వైపుల నుండి రాకపోకలు జరగకుండా పోలీసులు కాపలాగా ఉంచారు. ఉప్పరగూడెం సమీపంలో ఉన్న వెధుల్ల గెడ్డ ఉధృతంగా ప్రవహించి తుని నర్సీపట్నం రోడ్డు మీద నుండి ప్రవహించడంతో ముందు జాగ్రత్తలో భాగంగా పోలీసులు రాకపోకలు బంద్ చేశారు. సీఐ వెంట ఎస్సై టి రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు వెలగా వెంకటకృష్ణారావు బోడపాటి



సత్యనారాయణ షేక్ మీరాబాయి అంకారెడ్డి వెంకటేష్ పల్లా రామకృష్ణ మహిళా పోలీసులు ఉన్నారు.

# పంట నష్ట వివరాల నివేదికను
# అందజేసిన వ్యవసాయ శాఖా అధికారులు

**అక్షర విజేత కోటనందూరు.**

ఆగస్ట్, సెప్టెంబర్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు తుని నియోజకవర్గంలో పంటకు అపార నష్టం వాటిల్లింది.దెబ్బతిన్న పంటలను వ్యవసాయ, రెవిన్యూ అధికార్లతో ఇటీవల క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య పంటల నష్టాలపై అంచనాలు వేయాలని ఆదేశించారు.ఈమేరకు సెప్టెంబర్ 8వ తేదీ వరకు వ్యవసాయ శాఖ అధికారులు నష్టాలకు సంబంధించిన ప్రాథమిక నివేదికను ఎమ్మెల్యే యనమల దివ్య కు అందజేశారు.వర్షాల ప్రభావం మూడు మండలాలపై పడింది,వరి,పత్తికి సంబందించి 11,935 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.తొండంగి మండలంలో 4900 హెక్టార్లలో వరి,14.4హెక్టార్లలో పత్తి పంట దెబ్బతింది.తుని మండలంలో 2510 హెక్టార్లలో వరి పంట,575 హెక్టార్లలో పత్తి దెబ్బతింది.కోటనందూరు మండలానికి సంబందించి 3950హెక్టార్లలో వరి పంట దెబ్బతిన్నట్టుఅధికారులు నివేదికలు రూపొందించారు.నష్టపోయినరైతాంగాన్ని ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా పరిహారం చెల్లించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే యనమల దివ్య హామీ ఇచ్చారు.



## యడ్లపాడు ఎస్ఐ వి బాలకృష్ణకు వచ్చిన సమాచారం ప్రకారము



**అక్షర విజేత కొండవీడు**

మండలంలోని కొండవీడు గ్రామ సచివాలయంలో కోతముక్క ఆడుతున్నారు అనే సమాచారము రాగా యడ్లపాడు ఎస్ఐ వి బాలకృష్ణ సిబ్బంది వెళ్లి రైడ్ చేయగా కొత్తముక్క ఆడుతున్న 11 మందిని పట్టుకొని వారి వద్ద నుంచి 3,270/స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి విచారించి కేసు నమోదు చేయడమైనది.

కోటనందూరు మండలంలో

## మునిగిన వరి పంటలను పరిశీలన........
## వ్యవసాయ అధికారి చంద్రశేఖర్

**అక్షర విజేత కోటనందూరు.**

కాకినాడ జిల్లా కోటనందూరు మండలం లో మునిగిన అన్ని గ్రామాల వరి పంటలను వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ సోమవారం పరిశీలించారు. సైక్లోనకు వెంటనే ప్రభావితం చెందిన గ్రామాలు కాకరపల్లి, కేఈ చిన్ని పాలెం, పి కొట్టం ,కొత్త కొట్టం ,బిళ్ళ నందూరు గ్రామాల గ్రామస్తులు జగన్నాధపురం చెరువు వద్ద నష్టం అతిథిగా ఉందని పరిశీలించగా ఆ గ్రామాలు అందు సుమారుగా 230 ఎకరాలు విస్తీర్ణము వరి పంట పూర్తిగా నీటి మునిగింది అని అధికారులు నివేదిక పంపించడం జరిగినది అని మరియు తుఫాన్ కి నీటి మునిగిన వరి పొలాల్లో పిలకలు తొడిగే దశలో ఉన్న 20ు 40 రోజుల మధ్యలో ఉన్న నవి పంటకు బుస్టర్ డోస్ గా 20 కేజీలు యూరియా, 20 కేజీలు ఎం ఓ పి లను కలిపి మొత్తం ఎరువును పూర్తిగా తడిసిన పొలాల్లో నీరు పూర్తిగా పోయిన తర్వాతే వేసుకోవాలని, దీని ద్వారా వరి పంట త్వరితగతిన పుంజుకొని నష్టం చాలా వరకు తగ్గుతుందని, ఈ వాతావరణంలో ఆశించే తెగులు నివారణకు1/2 గ్రామ్ కార్బెండిజియం, రెండు గ్రాముల ఇంకో బెంజిన్ కలిపి పిసికారి చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ,వ్యవసాయ శాఖసహాయకులు తదితరులు పాల్గొన్నారు.







# వరద ప్రభావిత గ్రామా పంచాయతీలకు చెక్కులు పంపిణీ.......

అక్షర విజేత కోటనందూరు.
గ్రాపంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించిన పవన్ పంచాయితీలకు ప్రగతి పునాదులు వేసే బాధ్యతలను తన భుజస్కంధాలపై వేసుకున్నారు.ఆదిశగా భవిష్యత్తు ప్రణాళికలను అద్దుతున్న పవన్ గ్రామాల సుందరీకీకరణను అభిలాషిస్తున్నారు.అందుకనే మునుపెన్నడూ లేనివిధంగా పవన్ కళ్యాణ్ వరద ప్రభావిత పంచాయితీలకు భలే నజరానా ఇచ్చారు.ఒక్కొక్క పంచాయితీలకు లక్ష ఇస్తామన్న పవన్ చేతుల్లో చూపించి వరద ప్రభావిత పంచాయితీలకు చెక్కులు పంపించారు.తుని నియోజక వర్గానికి సంబందించి ఏడు పంచాయితీలు ఎంపిక కాగా ఇవాళ తుని సాయి వేదిక ఫంక్షన్ హాల్ లో కూటమి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ,జిల్లా జనసేన అద్యక్షుడు తుమ్మల బాబు, రాజా అశోక్ బాబు లతో కలిసి సర్పంచ్ లకు అందజేసారు.ఈకార్యక్రమంలోకూటమి నేతలు తోట




నగేష్యనమల రాజేష్, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి,ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణ చోడిశెట్టి గణేష్, బెండపూడి నాయుడు, వెలుగుల గోపాలకృష్ణ యాదాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెల్లి కాలనీ వాసులకు పునరావాస సహాయక చర్యలు

అక్షర విజేత కోటనందూరు.
తాండవ వరద ఉధృతి దృష్ట్యా నది ఒడ్డున ఉన్న ప్రాంతవాసులకుసహాయక కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలు జారీ చేయగా అధికారులు పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు.రెల్లికాలనీ వాసులకు తహశీల్దార్ ప్రసాదరావు నేతృత్వంలో పాఠశాల భవనంలో పునరావాసం కల్పిస్తూ సహాయక చర్యలు చేపట్టారు.మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేశారు.డిప్యూటీ తహశీల్దార్ కుసరాజు, మున్సిపల్ ఎఈ అభిలాష్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మున్సిపల్ మాజీచైర్మెన్ ఇనుగంటి సత్యనారాయణ,మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ, బంగారు నాగేశ్వరరావు,వీరెల్ల శ్రీను సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# పాయకరావుపేటలో వరద ముంపు
## ప్రాంతాలను పరిశీలించిన హోం మంత్రి వంగలపూడి అనిత





అక్షరవిజేత,పాయకరావుపేట.
పట్టణంలోని వరద ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాలను సోమవారం మధ్యాహ్నం హోం మంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. తాండవ నదికి ఎగువ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో అధికారులు ఆదివారం సాయంత్రం నది గేట్లను ఎత్తివేశారు. దీంతో తాండవ నదీ పరివాహక ప్రాంతంలోని పలు కోలనీలు, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. పట్టణంలోని శ్రీ పాండురంగ స్వామి దేవస్థానం వెనుక ఉన్న చాకలి పేట నీట మునిగింది. విషయం తెలుసుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాలను ఉన్నతాధికారులతో కలసి పరిశీలించారు. తాండవ నదీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తోన్న ప్రజలకు ఎటువంటి ప్రమాదం, ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు ప్రమాదకరంగా మారిన తాండవ బ్రిడ్జిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, గూటూరు శ్రీనివాసరావు, గొర్రెల రాజబాబు, పెదిరెడ్డి శ్రీను, యాళ్ల వరహాలబాబు, మజ్జూరి నారాయణరావు, జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి, తోట నగేష్ , బోడపాటి శివదత్, తహశీల్దార్ కళ్లెం జై ప్రకాష్ , ఎంపిడిఓ ఎఎ సాంబశివరావు, సిఐ గంట్లాన అప్పన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నల్లజర్ల మండలంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు

అక్షర్ విజేత, నల్లజర్ల
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నల్లజర్లపోలీస్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలలో కొవ్వూరు డిఎస్పి జి దేవకుమార్ ఆదేశాల మేరకు నల్లజర్ల మండలంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నల్లజర్ల సి ఐ నక్క శ్రీనివాస్, ఎస్ ఐ శ్రీహరిబాబు మరియు ప్రత్యేక దళలు. పాల్గొన్నారు.గణపతి ఉత్సవాలు నేపథ్యంలో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ కార్యక్రమం నిర్వహించమని తెలిపిన ఎస్సై శ్రీ హరి బాబు .



# అభివృద్ధితో నియోజకవర్గాన్ని పరుగులు పెట్టిస్తా -ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అక్షర విజేత / బుట్టాయిగూడెం .
వరద ముంపునకు గురైన పంచాయతీలకు నిధుల పంపిణీ కార్యక్రమాన్ని కొయ్యలగూడెంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి కేవలం 50 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం సిగ్గుచేటని అభిప్రాయపడ్డారు. ఎన్డీఏ కూటమి ఏర్పడి రెండు నెలలు వ్యవధి లోనే 20 కోట్ల రూపాయలు తీసుకువచ్చిన ఘనత తమదేనని , ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలలోనే అనేక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని తెలిపారు. రాబోయే సంవత్సర కాలంలో నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలు తీసుకువచ్చి డ్రైనేజీ సమస్య మరియు గుంతలు లేని రహదారులను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. క్రమ శిక్షణ గల తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానని , అతని అడుగుజాడలలో నడుస్తానని , తనకు పబ్లిసిటీతో పనిలేదని పబ్లిక్ సమస్యల తోనే నా పని అని అన్నారు. అధికారులు ప్రజల సమస్యలను తెలుసుకుని సత్వరమే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . లా అండ్ ఆర్డర్ విషయంలో తప్పు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించనని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడే కాకుండ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా తమ నాయకుడు కౌలు రైతులకు లక్ష రూపాయలు ఇచ్చారన్న సంగతిని గుర్తు చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఏ ఆపద వచ్చిన సైనికుల వలె జనసేన మరియు తెలుగుదేశం కార్యకర్తలు కష్టపడుతున్నారని ఆయన కొనియాడారు . ఆరుపదుల వయస్సు లో కూడా మన కోసం చంద్రబాబు నాయుడు కష్టపడుతున్నారని , అలాంటి వ్యక్తి మనకు ముఖ్యమంత్రి కావడం మన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. పోలవరం నియోజకవర్గంలో 31 పంచాయతీలకు 31 లక్షల రూపాయలు ఇచ్చిన పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. సర్పంచులు ఏ పార్టీ వారైనప్పటికీ సమస్యల కొరకు తనను నేరుగా సంప్రదించవచ్చునని , మీరందరూ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేసినప్పుడే తగిన గుర్తింపు వస్తుందని ఆయన సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు వరద ప్రాంతాలలో రాత్రింబవళ్లు కష్టపడి, పరిస్థితి సాధారణ స్థితికి వచ్చేవరకు విశ్రమించరని అన్నారు. సీఎం మరియు డిప్యూటీ సీఎం లు ఇద్దరు కృష్ణార్జునుల వలె రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,జిల్లా కార్యదర్శి గడ్డమనుకు రవి కుమార్, సీనియర్ నాయకులు పారేపల్లి రామారావు , సర్పంచ్ లు మరియు కార్యదర్శులు పాల్గొన్నారు.





# బస్టాండ్ నిర్మాణదాత సతీమణి ఆచంట రుక్మిణి మృతి పలువురు నివాళులు అర్పించారు

అక్షర విజేత, దేవరపల్లి
గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం.యర్నగూడెం ప్రయాణికుల విశ్రాంతి భవనం నిర్మాణదాత స్వర్గీయ ఆచంట రంగారావు సతీమణి రుక్మిణి (89)సోమవారం ఉదయం వయసురీత్యా కన్నుమూసారువీరికి ఆరుగురు కుమారులు ఒక కుమార్తె కలరు.నాలుగు రోడ్ల కూడలి అయిన యర్నగూడెంలో ప్రయాణికులు పడే ఇబ్బందులను అగచాటులను గుర్తించిన భర్త రంగారావు కోరిక మేరకు రెండు దశాబ్దాల క్రితం లక్షలాది రూపాయల వ్యయంతో అత్యంత సుందరీకరణతో ప్రయాణీకుల విశ్రాంతి భవనం నిర్మించడానికి తన కుటుంబసభ్యులతో కలసి రుక్మిణి ప్రోత్సాహం మారపురానిది వారు మృతి పట్ల ఎర్నగూడెం వాసులు నివాళులు అర్పించారు.



# సత్యవరం బ్రిడ్జిని పరిశీలించిన సిఐ అప్పన్న

అక్షరవిజేత,పాయకరావుపేట.మండలంలోని సత్యవరం బ్రిడ్జిని సోమవారం ఉదయం సిఐ గంట్లాన అప్పన్న, ఇఓపిఆర్డీ వై వి సత్యనారాయణ పరిశీలించారు. తాండవ నదికి ఎగువ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో అధికారులు ఆదివారం సాయంత్రం నది గేట్లను ఎత్తివేశారు. దీంతో తాండవ నదీ పరివాహక ప్రాంతంలోని పలు కోలనీలు, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. ఇదే సమయంలో సత్యవరం వద్ద తాండవ నదిపై గల బ్రిడ్జిపై నుంచి వరద నీరు పెద్ద ఎత్తున పొంగి ప్రవహించింది. దీంతో ఈ బ్రిడ్జిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న సిఐ అప్పన్న, ఎఎస్ఐ గోవిందరావు, పోలీసు సిబ్బంది, ఇఓపిఆర్డీ సత్యనారాయణ సత్యవరం బ్రిడ్జిని పరిశీలించారు. బ్రిడ్జిపై వరద ఉధృతి తగ్గేవరకూ ఈ మార్గంలో రాకపోకలు సాగించవద్దని ప్రయాణీకులు, స్థానికులకు సూచించారు.



# సి రాయవరంలో ఇల్లు దగ్ధం అయిన బాధిత కుటుంబానికి
# 25,140 రూపాయలు ఆర్థిక సహాయం
# అందజేసి అండగా నిలిచిన శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్

**అక్షరవిజేత, పాయకరావుపేట**
శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (యన్ఎస్ఆర్) అమ్మాయి స్ఫూర్తి నైనిత మొదటి పుట్టినరోజు సంధర్భంగా ఏర్పాటు చేసిన " శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ సహాయ నిధి " బాక్సులలో దాతలు వేసిన డబ్బులు, ఏలేశ్వరం స్థానిక యువత ఆర్థిక సహకారంతో మొత్తం 25,140 రూపాయలను కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, సి రాయవరం గ్రామంలో కొన్ని రోజులు క్రితం దుందుర్తి సూరిబాబు ఇళ్లు అగ్ని ప్రమాదానికి గురైన విషయం గ్రామస్తుల సమాచారం మేరకు తెలుసుకుని సోమవారం శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు, శ్రీ యువసేన స్వచ్ఛంద సేవా సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ సతీష్ పుట్టినరోజు సంధర్భంగా శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 25,140 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం గ్రామ యువత ఈపు రాము, ఇసరపు పోతురాజు, ఇసరపు శివ, కూరాకుల చంటి, దేవర రమణ, లోగేష్ వెంకటేష్, సామన శ్రీనివాస్, లక్ష్మణ్, వీరబాబు, పంచదార్ల శివ, ఫౌండేషన్ సభ్యులు దుర్గాప్రసాద్, శ్రీను, నాగ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గున్నారు.




# గోపాలపురం నియోజకవర్గంలో
# ఆరు గ్రామాలకు లక్ష రూపాయలు చెక్కులు పంపిణీ
# గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు

**అక్షర విజేత, ద్వారకా**
తిరుమల ఏలూరు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వరద ప్రభావిత గ్రామాలకు తన సొంత నిధులతో గ్రామానికి లక్ష రూపాయలు చొప్పున ప్రకటించడం జరిగింది ఆ ప్రకారమే మన నియోజకవర్గ పరిధిలో ద్వారకాతిరుమల మండలంలోని ఆరు గ్రామాలకు గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు . మద్దిపాటి వెంకట రాజు చేతుల మీదుగా అందించడం జరిగింది ,ఈ కార్యక్రమం లో జనసేన ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు మరియు ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# మణిపూర్‌లో డ్రోన్,
# క్షిపణి దాడులకు వ్యతిరేకంగా..

**అక్షర విజేత,**విద్యార్థుల భారీ నిరసనఇంఫాల్: మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. జాతుల మధ్య పోరాటానికి డ్రోన్లు, క్షిపణులను వినియోగిస్తున్నారు. ఇటీవల జరిగిన ఈ దాడుల్లో ముగ్గురు మరణించారు. ఈ నేపథ్యంలో డ్రోన్, క్షిపణి దాడులకు వ్యతిరేకంగా విద్యార్థులు భారీ నిరసన చేపట్టారు. సోమవారం ఇంఫాల్‌లోని రాజ్‌భవన్ ఎదుట పెద్ద సంఖ్యలో బైఠాయించారు. హింసాత్మక ఘటనలు పెరుగడంతో రాష్ట్రంలో విద్యాసంస్థలను సెప్టెంబర్ 9, 10న మూసివేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. స్కూల్ యూనిఫారం ధరించిన విద్యార్థులు గవర్నర్‌ను కలిసి తమ నిరసన తెలిపేందుకు పట్టుబట్టారు.కాగా, మణిపూర్‌లో ఏడాదిన్నర కాలంగా కుకీ, మైతీ జాతుల మధ్య సంఘర్షణ కొనసాగుతున్నది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీగా మోహరించిన కేంద్ర బలగాలు శాంతిని పునరుద్ధరించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్ర అదనపు బలగాలను వెనక్కి పంపాలని డిమాండ్ చేశారు.మరోవైపు రాష్ట్ర భద్రతా సలహాదారుని తొలగించాలని, యూనిఫైడ్ కమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే డ్రోన్, తుపాకీ దాడులకు నిరసనగా శుక్రవారంఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాల్లో వేలాది మంది స్త్రీ, పురుషులు మానవ హారం ర్యాలీలో పాల్గొన్నారు.



## క్యాన్సర్ రోగులకు కేంద్రం తీపికబురు..!
### మందులపై జీఎస్టీ తగ్గిస్తున్నట్లు చెప్పిన

**అక్షరవిజేత,** క్యాన్సర్ రోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే మందుల ధరలపై జీఎస్టీని తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. జీఎస్టీ కౌన్సిల్ 54వ సమావేశం సోమవారం జరిగింది. అనంతరం నిర్మలా సీతారామన్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. క్యాన్సర్ మందులతో పాటు స్నాక్స్‌పై జీఎస్టీ రేట్లను తగ్గిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుబంధ విద్యాసంస్థలను జీఎస్టీ నుంచి మినహాయించినట్లు తెలిపారు. వాణిజ్య ఆస్తులను అద్దెకు ఇవ్వడం రివర్స్ ఛార్జ్ మెకానిజం కిందకు తీసుకువస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు. క్యాన్సర్ మందులపై జీఎస్టీని 12శాతం నుంచి 5శాతానికి తగ్గించామని.. దాంతో ఖర్చును మరింత తగ్గించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఎంపిక చేసిన స్నాక్స్‌పై పన్నును 18శాతం నుంచి 12శాతానికి తగ్గించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ఆన్‌లైన్ గేమింగ్ ఆదాయం ఆరు నెలల్లో 412శాతం పెరిగి రూ.6,909 కోట్లకు చేరుకుందని తెలిపారు. రేట్ల హేతుబద్ధీకరణపై జీఓఎం స్టేటస్ రిపోర్టును సమర్పించాల్సి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఒకటి రియల్ ఎస్టేట్, మరొకటి రేట్ల హేతుబద్ధీకరణపై స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాల్సి ఉందన్నారు. ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినోల స్థితిగతులను సైతం కౌన్సిల్ సమావేశంలో ప్రదర్శించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. క్యాసినో ఆదాయం 30శాతం పెరిగిందని తెలిపారు. ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదికను సమర్పిస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆరోగ్య బీమాపై జీఎస్టీని ఎత్తివేసే నిర్ణయం తీసుకోలేదని.. నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేశామన్నారు. ఆరోగ్య బీమాపై రేటును అంచనా వేయడానికి జీఎస్టీ కౌన్సిల్ మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదిక అందజేస్తుందని వివరించారు. అంతేకాకుండా మతపరమైన తీర్థయాత్రల కోసం హెలికాప్టర్ సేవల నిర్వహణపై పన్నును ఐదు శాతానికి తగ్గించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. ఈ విషయాన్ని ఉత్తరాఖండ్ ఆర్థిక మంత్రి ప్రేమ్ చంద్ అగర్వాల్ సోమవారం వెల్లడించారు. సేవలపై పన్ను 18శాతం నుంచి 5శాతానికి తగ్గించారు.

